విషయము నెం. 266 ఆర్.సి.నం.3770/88/పి1/తే.

విషయము:- సిబ్బంది - నగరాభివృద్ధి సంస్థ - జూనియర్ ప్లానింగ్ అధికారులను నేరుగా నియామకం చేయుట - గురించి.

...

ప్రభుత్వం వారు ఆమోదించిన జూనియర్ ప్లానింగ్ అధికారుల సంఖ్యాబలం దృష్ట్యా ప్రస్తుతం నగరాభివృద్ధి సంస్థలో 4 జూనియర్ ప్లానింగ్ అధికారుల ఉద్యోగములు ఖాళీగా యున్నవి. వాటి వివరములు యీ క్రింది విధముగానున్నవి.

| | | |
|---|---|---|
| మొత్తం ప్రభుత్వం అనుమతించిన జూనియర్ ప్లానింగ్ అధికారుల సంఖ్య. | .. | 15 |
| నింపబడిన ఉద్యోగముల సంఖ్య | .. | 11 |
| ఉద్యోగములు ఖాళీ సంఖ్య | .. | 4 |

ప్రస్తుతం నగరాభివృద్ధి సంస్థలో జూనియర్ ప్లానింగ్ అధికారిగా పదోన్నతి (ప్రమోషన్) యిచ్చుటకు దిగువ స్థాయిలో వాస్తు శాస్త్రం మరియు రవాణా ప్రణాళికలలో అర్హత కలిగిన ఉద్యోగులు ఎవరూ లేరు. కేవలం ఒక ఉద్యోగి మాత్రం యల్.సి.ఇ. విద్యార్హతతో జూనియర్ ప్లానింగ్ అధికారిగా పదోన్నతి పొందుటకు అర్హత కలిగియున్నారు.

పై విషయముల దృష్ట్యా, మిగిలిన మూడు ఖాళీలను పూరించుటకు నేరుగా ధరఖాస్తులను ఆహ్వానించు పద్ధతి ద్వారా నియామకం చేయుటకు ప్రతిపాదించబడినది. సదరు నియామకం రోష్టరు పద్ధతిని అమలు పరుస్తూ, వాస్తు శాస్త్రంలో మరియు భూ స్వరూపంలో ప్రత్యేక పాఠాంశాలుగా గల పోష్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీలు కలవారితో రెండు పోష్టులు నింపుటకు మరియు రవాణా ప్రణాళిక మరియు రవాణా యింజనీరింగ్‌లలో ప్రత్యేక పాఠ్యాంశాలుగా గల పోష్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీ గల వారి నుండి ఒక ఖాళీ నింపుటకు ప్రతిపాదించబడినది.

ప్రభుత్వం వారి మెమో నం.399/కె2/89-1/తే.8-12-89లో అనధికార వ్యక్తుల అధిపతులుగా గల సంస్థలలో నూతన నియామకంలను నిలుపు చేస్తూ, ఆదేశించియున్నారు. పై ఉద్యోగముల అవసరం ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రభుత్వం వారికి యీ కార్యాలయపు లేఖ నెం.3770/88/పి1/తే.6.12.91లో పై మూడు జూనియర్ ప్లానింగ్ అధికారుల ఉద్యోగములను నేరుగా నియామకం చేయుటకు అనుమతించవలసినదిగా కోరడమైనది.

పై విషయములో ప్రభుత్వము నుండి సదరు జూనియర్ ప్లానింగ్ అధికారుల ఉద్యోగులను నేరుగా నియామకం చేయు విషయంలో ప్రభుత్వ ఆమోదము కొరకు వ్రాసిన విషయంలో నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు తీసుకున్న చర్యను ఖరారు చేయవలసినదిగా నగరాభివృద్ధి సంస్థ ముందుంచడమైనది.

SUBJECT NO.266 RATIFIED.

[signature]